జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 7-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 447 పేజీలు: 4 వెల : రూ.7

# డీఆర్‌డీఏ.. అక్రమాల పుట్ట

## తవ్వుతున్న కొద్దీ వెలుగులోకి నిజాలు




* వెలుగు కేంద్రం.. అవినీతి కేంద్రం * డీఆర్‌డీఏలో అవినీతి మూలం మరింత లోతుగా బహిర్గతం * వెలుగు ఉద్యోగి ఆత్మహత్య లేఖతో కలకలం * "మేము ఏమీ చేయలేదు.. సంతకం పెట్టమంటే పెట్టాం" అని లేఖలో ఆవేదన * పులటా రవికుమార్, రఘుపాత్రుని హేమసుందర్ పేర్లు ముందుకు * కుటుంబ సభ్యుల పేర్లతో 'ఆర్‌కే ఏజెన్సీ' తప్పుడు బిల్లులు * టెండర్లు లేకుండా స్టేషనరీ, ప్రింటింగ్, కంప్యూటర్ల కొనుగోలు * జిఎస్టీ చెల్లింపులు లేకుండానే నిధుల మళ్లింపులు * రాత్రివేళల ఉద్యోగులపై బలవంతపు పనులు * మహిళా సిబ్బందిపై ఒత్తిడి * ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేదు * స్థానిక ఉన్నతాధికారి దన్నుతో అక్రమాలకు రెక్కలు * పేదల పథకాలను కొల్లగొడుతున్న అవినీతి ముఠా * రోజుకొక కొత్త బండారం యటపడుతుందంటున్న ఉద్యోగులు * వెంటనే విచారణకు ప్రజల డిమాండ్

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 6 (వార్త):** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) లో రోజురోజుకూ అవినీతి పాలనకు ప్రతీకగా మారిపోతోందని వెలుగులోకి వచ్చిన కొత్త విషయాలు మరింత సంచలనం రేపుతున్నాయి. "వెలుగు" అని పేరు పెట్టిన పేదల పథకాలు అధికారుల దుర్వినియోగంతో చీకట్లో మునిగిపోతున్నాయని ఉద్యోగులు ముక్కుసూటిగా ఆరోపిస్తున్నారు.

### ఆత్మహత్యా లేఖే.. నిదర్శనం

సంస్థలోని ఒక వెలుగు ఉద్యోగి గతంలో ఆత్మహత్యాయత్నం చేస్తూ రాసిన లేఖ తాజాగా ఇప్పుడు కలకలం రేపుతోంది. తాను ఏ అవినీతిలోనూ భాగస్వామి కాదని, పై అధికారుల ఒత్తిడితో సంతకాలు మాత్రమే పెట్టానని, తప్పుడు ఆరోపణలు వేసి తానొక నిందితుడిగా మారిపోయానని ఆ లేఖలో పేర్కొన్నాడు. "మాకు ఏమీ తెలియదు.. సంతకం చేయమంటే చేసాం అంతే" అని ఆ లేఖలో ముక్కుసూటిగా రాసిన వాక్యాలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో జరుగుతున్న దారుణాలకు అద్దం పడుతున్నాయి.

### కుంభకోణాల కర్త, కర్మ, క్రియ వాళ్లే!

ఒక్కరు పులటా రవికుమార్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (హెచ్‌ఆర్ ఫైనాన్స్) అయితే.. మరొకరు రఘుపాత్రుని హేమసుందర్, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్.. ఈ ఇద్దరి ఆధ్వర్యంలోనే డిఆర్‌డిఏలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని ఉద్యోగులు నోరు విప్పుతున్నారు. ఆర్డర్ వేయడం, బిల్లులు కట్టడం, నిధులు మళ్లించడం అన్నీ వారి ఇష్టప్రకారం.. వారి కనుసన్నల్లోనే జరుగుతున్నాయి అని కసిగా చెబుతున్నారు. దానికి ఆజ్యం పోస్తున్నట్లు లేఖలే బయట పడుతున్నాయి.

### ఆర్‌కే ఏజెన్సీ.. తప్పుడు బిల్లుల కేంద్రం..

గతంలో జాతీయ వార్త బిల్లులతో సహా వెలికి తీసిన వివరాల ప్రకారం.. సంస్థ నిధులను దుర్వినియోగం చేసేందుకు కుటుంబ సభ్యుల పేర్లతో ఆర్కే ఏజెన్సీ పేరుపెట్టి తప్పుడు బిల్లులు జారీ చేస్తున్నట్టు బయటపడింది. స్టేషనరీ సరఫరాలు.. ప్రింటింగ్ కాంట్రాక్టులు.. కంప్యూటర్లు, ప్రింటర్లు..లెటర్ హెడ్‌లు, పేపర్లు.. ఇవన్నీ టెండర్లు లేకుండా, జిఎస్టి చెల్లింపులు


R.K.Agencies
Where Quality Comes First
Proprietor R.Katyayani
Plot No.5, Adityanagar Colony, Arasavalli, SRIKAKULAM - 532 401
Email: rkagencies9098@gmail.com Ph: 08942-359743

PRESIDENT, ZILLA MAHILA SAMAKHYA
SRIKAKULAM
MAHILA DINOTSAVAM PROGRAMME

CASH / CREDIT
No : 601
Date: 07-03-2024


| No | Description | Size | No of Feets | Qty | Rate Per Unit | Total Amount |
|---|---|---|---|---|---|---|
| 1 | MEMENTOES | SMALL | 1 | 45 | 200.00 | 9000.00 |
| 2 | SHAWALS | | 1 | 45 | 150.00 | 6750.00 |
| 3 | MAHILA DINOTSAVAM FLEXY | 20X6 | 120 | 1 | 15.00 | 1800.00 |

Total Amount 17550.00
Round off (+/-) 17550.00
in words Rupees Seventeen Thousand Five Hundred Fifty Only

లేకుండా నేరుగా ఆ ఏజెన్సీ ద్వారానే బిల్లులు మంజూరు చేసినట్లు ఆధారాలు చెబుతున్నాయి. జాతీయ వార్త కథనం ప్రకంపనలు సృష్టించిన తర్వాత కూడా ఆ సంస్థ నుంచి గాని ఆ శాఖ నుంచి గాని ఎలాంటి ఖండన ప్రకటనలు ఇప్పటికీ రాకపోవడం గమనార్హం.

### రాత్రివేళల సమావేశాలు.. ఉద్యోగుల ఆవేదన..

డిఆర్డీఏలో అధికారుల విచ్చలవిడిగా వ్యవహారంపై మరో సంచలన అంశం వెలుగులోకి వచ్చింది. ఇద్దరు డిపిఎంలు రాత్రిళ్లు ఆఫీసులోనే ఉద్యోగులను బలవంతంగా కూర్చోబెట్టుకుని వ్యక్తిగత పనులు చేయించుకుంటున్నారని, మిగతా సిబ్బందిని ఇళ్లకు పంపకుండా గంటల తరబడి ఉంచుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. "మేము రాత్రి 8 గంటలకు ఇంటికి వెళ్తే కూడా ఇబ్బందులు పెడుతున్నారు. పరిపాలన అన్నీ వారి ముఠా చేతుల్లోనే ఉంది" అని బాధితులు చెబుతున్నారు. సీఈఓ సెర్ప్, ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే పలు లేఖలు పంపినప్పటికీ ఇప్పటి వరకు ఏ మాత్రం చర్యలు కనిపించకపోవడం ఉద్యోగుల్లో తీవ్ర నిరాశ కలిగిస్తోంది. పైగా, స్థానికంగా ఉన్న ఒక ఉన్నతాధికారి 'దన్ను' చూసుకొని ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ఉద్యోగులే బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. పేదల కోసం తెచ్చిన పథకాలే అవినీతి పాలు అవుతున్నాయి. పేదలకు రావలసిన సొమ్ము అధికారుల ఖాతాల్లోకి పోతోంది. ఇలాంటి అవినీతిని ఎందుకు సహించాలి? అంటూ ఉద్యోగులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెలుగు కేంద్రం పేరు చెడగొడుతున్న అవినీతి


C.E.O. SERP VIJAYAWADA
Regd - Post

అధికారులపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఉద్దానంలో.. భల్లూక బీభత్సం

* చిన్ననారాయణపురంలో నలుగురు రైతులపై దాడి
* చివరకు జీడితోటలో ఎలుగుబంటి మృతి
* ఘటనాస్థలాన్ని పరిశీలించిన అటవీ అధికారులు



**మందస, సెప్టెంబర్ 6(వార్త):** ఉద్దాన ప్రాంతమైన నారాయణపురం పంచాయతీలో ఎలుగుబంటి బీభత్సం సృష్టించింది. నారాయణపురం జీడితోటల్లో గొరకల పాపారావు అనే రైతును గాయపరిచిన ఎలుగుబంటి శనివారం మరో నలుగురు రైతులపై దాడిచేసి, గాయపరిచింది. గత రెండు రోజులుగా నారాయణ పురం పంచాయతీలో పలువురు రైతులపై దాడులు చేసిన ఎలుగుబంటి చివరకు హతమైంది. జీడితోటలకు వెళ్తున్న రైతులు, ప్రయాణీకులపై దాడి చేస్తున్నాయి. నారాయణపురం, చిన్ననారాయణపురం జీడితోటల్లో సంచరిస్తూ.. స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది. లక్ష్మీనారాయణ, పున్నయ్య, మోహనరావు, సోమయ్యలపై దాడి చేసింది. వీరిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, చికిత్స అందజేస్తున్నారు. కాగా, పలువురిపై దాడి చేసిన ఎలుగుబంటి కూడా జీడి తోటల్లోనే మరణించింది. ఎలుగు మరణించిందన్న విషయాన్ని తెలుసుకుని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్, ఏసీఎఫ్ నరేంద్ర, కాశీబుగ్గ రేంజ్ అధికారి ఎ.మురళీకృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము, మందస పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, సెక్షన్ అధికారులు రాజు, రజనీకాంత్, ఎఫ్‌బీఓలు రానా సంతోష్ కుమార్, లక్ష్మణమూర్తి, బిందుమతి తదితరులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పశు వైద్యాధికారి శ్రీకాంత్ మరణించిన ఎలుగుకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ఎలుగును పూడ్చిపెట్టారు. ఎలుగు ఎలా మరణించిందన్న దానిపై అటవీ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఎలుగుదాడిలో గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



## మాకో రూలు.. అతనికో రూలా?

* ఇదేం రోడ్డు విస్తరణ * ఎమ్మెల్యే పేరు చెప్పి భవనం కూల్చివేతను అడ్డుకున్న వ్యక్తి * వెల్లువెత్తుతున్న విమర్శలు

**సరుబుజ్జిలి, సెప్టెంబర్ 6 (వార్త):** ఇటీవల సరుబుజ్జిలి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కొలతల మేరకు రోడ్డుకు ఆనుకుని ఉన్న షాపులు, ఇళ్లను తొలగించారు. అయితే ఓ వ్యక్తికి చెందిన ఇంటిని మాత్రం కూల్చలేదు. ఎమ్మెల్యే కూన రవికుమార్ పేరు చెప్పడంతో ఆ వ్యక్తి ఇంటిని సంబంధిత అధికారులు కూల్చకుండా వదిలేశారు. ఆ ఇంటి చుట్టుపక్కల కొట్టేసిన అధికారులు ఆ ఒక్క ఇంటిని కూల్చకపోవడంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాకో రూలు.. అతనికో రూలా అని ప్రశ్నిస్తున్నారు. కొందరు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని దందా చేస్తుండడంతో కూన రవికి చెడ్డపేరు తెస్తున్నారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని కొందరు ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## విజేతలకు బహుమతుల ప్రదానం

**మందస, సెప్టెంబరు 6(వార్త):** జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలలో 9వ తరగతి విద్యార్థిని ఎన్.మానస, ప్రథమ స్థానం, 10వ తరగతి విద్యార్థిని బి.షాలిని ద్వితీయ స్థానం సాధించారు. జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ రోణంకి వెంకటరమణ బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎస్.భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయినిలు ఎం.ఇందిరావతి, ఎల్.లలితకుమారి, ఎస్.లావణ్య, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# 240 లీటర్ల సారాతో నలుగురి అరెస్టు

### -రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### -మరో ముగ్గురి పై కేసు నమోదు

**మందస, సెప్టెంబరు 6(వార్త):** ఒడిశా నుంచి 240లీటర్ల రవాణా అవుతున్న నాటుసారా రవాణాపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించారు. సోంపేట ఎక్సైజ్ సీఐ జీవీ రమణ, సిబ్బందితో దాడులు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలతో ఒడిశా నుంచి నాటుసారా రవాణా సమాచారం రావడంతో సిబ్బందితో చొట్రాయిపురం బస్టాప్ వద్ద ఒక ద్వి చక్ర వాహనాన్ని పట్టుకొని, రవాణా చేస్తున్న 8పాలిథిన్ సంచుల లో ఉంచిన 1200 నాటుసారా ప్యాకెట్లు(120 లీటర్లు)ను స్వాధీన పరచుకుని, ఇద్దరి వ్యక్తులను అదుపులో తీసుకున్నారు. నాటుసారాను రవాణా చేస్తున్న వారిలో కంచిలి మండలం కాలాపానికి చెందిన సవర నాయక్, సోంపేట మండలంలోని బూరగాంకి చెందిన కొర్రాయి గోవిందలను అరెస్ట్ చేశామని సీఐ రమణ చెప్పారు. నాటుసారా ప్యాకెట్లను బూరగాంకి చెందిన కర్రి మోహిని, రాపాక కృష్ణమూర్తి, గోకర్ణపురంనకు చెందిన అయితి దాశరథికి సరఫరా చేస్తున్నట్లు చెప్పటంతో వారి మీద కూడా కేసులు నమోదు చేశామన్నారు. కంచిలి మండలం జలంత్రకోట



పాతాళేశ్వరుని గుడి దగ్గర వద్ద ఒక ద్విచక్ర వాహనాన్ని పట్టుకుని, 8 పాలిథిన్ సంచులలో ఉంచిన 1200 నాటుసారా ప్యాకెట్లు(120 లీటర్ల)ను స్వాధీన పరచుకుని, ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. నాటుసారాను రవాణా చేస్తున్న వారిలో కంచిలి మండలం కుంబరినౌగాంకి చెందిన పింకు గౌడ, కాకర్లపుట్టుగకు చెందిన కాకర్ల సోమేష్ లను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. ద్విచక్రవాహానాన్నిసీజ్ చేశామన్నారు. వీరి నలుగురిని సోంపేట మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరిగిందని, పట్టుబడిన నాటుసారా విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. దాడులలో సిబ్బంది మార్కారావు, భాను, అరుణ్, ఉమాపతి, గుణాకర్ పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా శక్తి యాప్



**పలాస, సెప్టెంబరు 6(వార్త):** సెల్ ఫోన్లు ప్రతి ఒక్కరి జీవితంలో భాగస్వామి అయిందని, మీ మీ సెల్ ఫోన్ లో శక్తి యాప్ ఉంటే మహిళలకు భద్రత కలుగుతుందని కాశీబుగ్గ డి.ఎస్.పి ఎం వెంకట అప్పారావు అన్నారు. సూర్య తేజ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు శక్తి యాప్ ఆవశ్యకత గురించి శనివారం శక్తి టీం పలాస అవగాహన కల్పించారు. ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శనివారం శక్తి బృందాలు కాలేజీలు, పాఠశాల విద్యార్థులకు శక్తి టీమ్ సిబ్బంది శక్తి యాప్ తో మహిళలు,కు రక్షణ భద్రత ఉంటుందని కావున ప్రతి ఒక్కరు శక్తి యాప్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ కావాలని శక్తి బృందాలు మహిళలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ డి.ఎస్.పి %డ% శక్తి యాప్ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ శక్తి యాప్ యొక్క ప్రయోజనాలు సేవలు వివరించి మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి అప్ ద్వారా దయల్ 112, ఎస్ ఓ ఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని ,మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక ఆయుధంగా పని చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు రక్షణగా శక్తి మొబైల్ యాప్ ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు మీ యొక్క మొబైల్ ఫోన్లు నందు శక్తి యాప్ ని నిక్షిప్తం చేసుకుని ఆపద, అత్యవసర సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరని శక్తి యాప్ గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత, రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో విస్తృత స్థాయిలో శక్తి బృందాలు శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యతేజ కళాశాల ప్రిన్సిపాల్ దానేటి పద్మజా కామేశ్వరరావు, శక్తి టీం ఎస్ఐ శివ, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గురువును మించిన దైవం లేదు

**ఎల్ఎన్ పేట, సెప్టెంబరు 6(వార్త):** విద్యాబుద్ధులు నేర్పడంలో గురువును మించిన దైవంలేదని, అటువంటి గురువులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపిపి రెడ్డి జ్యోతి లక్ష్మి అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే అది ఒక్క ఉపాధ్యాయుడు వల్లే సాధ్యమని అన్నారు. శనివారం ఎల్ ఎన్ పేట జంక్షన్ శ్రీ భువనేశ్వరి పంక్షన్ హాల్ నందు ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజ అభివృద్ధికి మూల పురుషుడని, సమాజ బాగుకు ఒక ఆయుధమని తెలిపారు. ఉపాధ్యాయుడు అందరికీ ఆదర్శంగా ఉన్నందున వారికి ఎప్పటికీ గౌరవం ఉంటుందన్నారు. ప్రతీ ఒక్క ఉపాధ్యాయుడు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యనందించాలన్నారు. అలాగే విద్యాశాఖాధికారులు మణికుమార్, చంద్రమౌళి మాట్లాడుతూ పిల్లలలో లోపాలను, వెనుకబాటుతనాన్ని గుర్తించి వారు విద్యలో ఎదిగేలా నైపుణ్యతతో కూడిన విద్యను అందించాలని రానున్న 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అందరూ కలిసి కృషి చేద్దా



మన్నారు. ప్రతీ ఒక్క ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యనందించి నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కిలారి త్రినాధులు, మండల టిడిపి యువనాయకులు అంపిలి పోలినాయుడు, మాజీ జడ్పిటీసి శివ్వాల తేజేశ్వరరావు, సర్పంచ్ లు వెలమల గోవిందరావు, నడిపిల్లి నారాయణరావు, శివ్వాల కిషోర్ బాబు, మండల వైకాపా అధ్యక్షుడు పేనుమజ్జి విష్ణు, బిజెపి మండల అధ్యక్షుడు మహంతి రవికుమార్, వ్యవసాయాధికారి కె.సింహాచలం, ఉత్తమ ఉపాధ్యాయులు ఎం.కె. మిత్రో, పలువురు అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భావి తరాలకు వృక్ష సంపద అందించాలి : ఆర్డీవో

**పలాస, సెప్టెంబరు 6(వార్త):** భావితరాలకు వృక్ష సంపదే అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలాస ఆర్డివో గ్రంధి వెంకటేష్ అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి శత జయంతి వేడుకలలో భాగంగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రశాంతినిలయము వారు చేపట్టిన జాతీయసేవా ప్రణాళిక ప్రేమతరూ కార్యక్రమము శనివారం శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురములో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 31వ తేదీన శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ చేతుల మీదుగా ప్రారంభించబడిన శ్రీ సత్యసాయి నర్సరీ లో...స్వయంగా భక్తితో పెంచిన 10,000 మొక్కలును జిల్లాలో 100 పాఠశాలలకు ఉచితంగా పంపిణీ కార్యక్రమం చేశారు. పలాస ఆర్డివో గ్రంధి వెంకటేష్ చేతుల మీదుగా




నిర్వహించారు. ఈ సేవాకార్యక్రమములో శ్రీ సత్యసాయి సేవాసంస్థలు రాష్ట్ర అధ్యక్షులు రఘుపాత్రుని లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు సూర రామచంద్రరావు, ప్రేమతరూ ఇంఛార్జ్ బోయిన చంద్రమౌళి, ఎడ్యుకేషన ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ఉప అధ్యక్షులు తాళాసు శ్రీనివాసరావు, మల్లా శరత్, బైరాగి, జామి శ్రీను, కందుల కాశీ, కొంచాడ సూకరాజు, గుండ్ర లింగరాజు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులుపాల్గొన్నారు.



## మార్కండేయులు ఉదారత అభినందనీయం

**మందస, సెప్టెంబరు 6(వార్త):** వ్యాపారవేత్త, ఆధ్యాత్మికవేత్త దేవరశెట్టి మార్కండేయులు చూపిన ఉదారత అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. మందస పట్టణానికి చెందిన మార్కండేయులు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మందస మండల యూనిట్ కు మైక్సెట్(సౌండ్సస్టం) అందజేశారు. సంఘం అధ్యక్షుడు అంపోలు త్రినాథరావు అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కండేయులు దాతృత్వం చూపారని కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆధ్యాత్మికంగా కూడా ముందుంటారన్నారు. మార్కండేయులకు తిలకాధారణ చేసి, దుశ్శాలువను కప్పి, పూలమాలతో సన్మానించారు. మరిన్ని మంచి కార్యక్రమాలు ఆయన చేయాలని ఆకాంక్షించారు. అనంతరం అంపోలు త్రినాథరావు, సంఘం కార్యదర్శి వాయిలపల్లి నారాయణరావు, కొర్ల వాసుదేవరావు, గొర్లె సాంబమూర్తి, సన్మాన గ్రహీత దేవరశెట్టి మార్కండేయులు ప్రసంగించారు.

## తిలారులో గురుపూజోత్సవం



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 6(వార్త):** తిలారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం గురుపూజోత్సవం వేడుకలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణ లో ఉంటూ, బ్లాక్ బోర్డ్ పై పాఠాలు బోధిస్తూ, ఉపాధ్యాయులకు కొన్ని క్రీడలు నిర్వహించి, గురువులకు పాదపూజ చేసి విద్యార్థిని విద్యార్థులు దుశ్శాలువతో సన్మానించారు, అనంతరం క్రీడలకు బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేఖర్, కోటేశ్వరి, నాయుడు గుడివాడ కామేశ్వరరావు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు..


## గ్రామాలు ప్రశాంతతకు నిలయాలు




**మందస, సెప్టెంబరు 6(వార్త):** గ్రామాలు ప్రశాంతతకు నిలయాలని, అదే పద్ధతి కొనసాగాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మఖరజోల పంచాయతీలో గల అల్లిమెరక గ్రామంలో పల్లెనిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి, భద్రతలను కాపాడడానికే పోలీస్ వ్యవస్థ ఉందన్నారు. కక్షలు, కార్పణ్యాల మానుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు ఎంతో ప్రశాంతతకు నిలయంగా ఉండే పల్లెల్లో అదే విధానం కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం చట్టాలు కఠినంగా ఉన్నాయని, అందుకు అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంకల్పం, నారీశక్తి తదితర ప్రత్యేక పథకాలపై వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, వీటి ఉచ్చులో పడవద్దని కోరారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**పలాస, సెప్టెంబరు 6(వార్త):** పలాస కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి, అధ్యక్షులు, మండల న్యాయ సేవా సంఘం యు.మాధురి అన్నారు. శనివారం పలాస, వజ్రపు కొత్తూరు పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవాలని, ముందస్తు లోక్ అదాలత్ ల ద్వారా కూడా కేసులను రాజీ చేసుకోవచ్చని న్యాయమూర్తి తెలిపారు. కక్షిదారులందరూ కూడా సెప్టెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకుని వారికి గల పెండింగ్లో గల రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశిబుగ్గ సీఐ పి సూర్యనారాయణ, వజ్రపు కొత్తూరు ఎస్సై, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పలాసలో 8న టెన్నికాయిట్ జిల్లా జట్టు ఎంపిక

**పలాస, సెప్టెంబరు 6(వార్త):** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 8న రెండు గంటలకు రాష్ట్ర స్థాయి టెన్ని కాయిట్ ( స్త్రీ,పురుషుల) పోటీలకు జిల్లా జట్టు ఎంపికలు నిర్వహిస్తామని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లా సంతోష్ కుమార్, కార్యదర్శి సుడియా వెంకట జోగారావు తెలిపారు. క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రము, నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకు రావాలని ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తవిటయ్య కోరారు.


## ప్రైవేటు బస్‌లకూ.. స్త్రీ శక్తి పథకం వర్తింపజేయాలి

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 6(వార్త):** జిల్లాలో ప్రైవేటు బస్‌లకు కూడా స్త్రీ శక్తి పథకం వర్తింప జేయాలని ప్రైవేటు బస్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా సూర్యప్రకాష్ కోరారు.ఆర్ టి సి లో పథకం ప్రవేశ పెట్టడం వలన ప్రైవేటు బస్ లకు నష్టం వాటిల్లుతుందని, జిల్లాలో 60 రూట్ లలో బస్ లు తిరుగుతున్నాయని వాటికి కూడా అమలు చేసి ఆదుకోవాలని కోరారు.

## చంద్రగ్రహణంతో వాసుదేవ ఆలయం మూసివేత

**మందస, సెప్టెంబరు 6(వార్త):** భక్తుల కొంగు బంగారంగా పిలవబడే శ్రీవాసు దేవపెరుమాళుని ఆలయం చంద్ర గ్రహణం కారణంగా ఆలయం తలుపులను మూసి వేస్తున్నట్టు వేదపండితులు, అర్చకులు చెప్పారు. గ్రహణం సందర్భంగా ఈ నెల 7న మధ్యాహ్నం 12 గంటల అనంతరం స్వామివారికి విశ్రాంతి ఇవ్వనున్నామన్నారు. ఉదయం యథావిధిగా పూజలు జరుగుతాయన్నారు. 8న సోమవారం ఆలయంలో ప్రత్యేక శుద్ధి, అభిషేకాలు, పూజలు చేసిన అనంతరం భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులు గమనించాలని కోరారు.

## ప్రాథమిక పాఠశాలకు కుర్చీలు, ఫ్యాన్లు వితరణ



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 6(వార్త):** టి బరంపురం ప్రాథమిక పాఠశాల లో గ్రామస్తులు తిప్పన ధనంజయ రెడ్డి మరియు ధూపాన నూకరాజు, కుర్చీలను, పేరెంట్స్ ఎస్ఎంసి చైర్మన్ మరియు సభ్యులు కలిపి రెండు ఫ్యాన్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోలా ధనలక్ష్మికి సర్పంచ్ కారింగి త్రినాథరెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ ధూపాన రాజ్యలక్ష్మి, ఉప చైర్మన్ మమత, ఉపాధ్యాయనీలు ధనలక్ష్మి, శ్రావణి, గ్రామ పెద్దలు ఎదురు కేదారి, దక్కత మోహన్ రావు, దక్కత వాసు, ధూపాన నూకరాజు, దూపాన నారాయణ, ధూపాన లింగయ్య, నాగిరెడ్ల మావయ్య, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. పధానోపాధ్యాయురాలు కోలా ధనలక్ష్మికి మరియు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పురస్కారం అందుకున్న టీచర్ శ్రావణిని ఎస్ఎంసి చైర్మన్ దూపన రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సర్పంచ్ కారింగి త్రినాథరెడ్డి సమక్షంలో ఇద్దరు ఉపాధ్యాయనీలకు ఘన సత్కారం చేశారు.

## మహా అన్నదానం



**పలాస, సెప్టెంబరు 6(వార్త):** అన్నదానం మహా పుణ్య ఆకార్యం.. అన్ని దానాలకన్న అన్నదానం ఎంతగొప్పదో మన సంస్కృతి చెబుతుంది. అందులో వినాయక చవితి ఉత్సవాలలో ఈసందడి మరింతగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో లక్కీ షాపింగ్ మాల్, ఎంపీడీవో కాలనీ వద్ద కార్యాలయం వద్ద, చేపల మార్కెట్ వద్ద భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఆయా ఉత్సవ కమిటీలు నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు అన్నప్రసాదం వితరణలలో పాల్గొన్నారు. భక్తుల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహించినప్పటి ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో విరాళాలు అందజేసి అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పలాస టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, టిడిపి నాయకులు సప్ప నవీన్, బడ్డ నాగరాజు, లోడగల కామేష్, పీరికట్ల విఠల్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉపాధ్యాయులకి సన్మానం



**పోలాకి, సెప్టెంబరు 6(వార్త):** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అనగా స్వర్గీయ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పోలాకి మండలం లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవంలో మండలము లోగల పదవీవిరమణ చేసిన ఉపాధ్యాయ లను మరియు ఉత్తమ ఉపాధ్యాయు లను గౌరవించి సన్మానం చేసిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణన్ నాయుడు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన 'నారాయణ' విద్యార్థిని బేబిశ్రీ



**శ్రీకాకుళం, సెప్టెంబర్6 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని మధురానగర్‌లో ఉన్న నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న వై.బేబిశ్రీ పదో ఏపీస్టేట్ సబ్‌జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రకాశం జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. నారాయణ స్కూల్‌లో చదువుతూ మరోపక్క క్రీడల్లో సత్తా చాటిన బేబీశ్రీకి పాఠ శాల ఆర్ఐ రాంబాబు, ప్రిన్సిపాల్ భాస్కర్‌తో పాటు పీటీలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# ఎరువులను తక్షణమే పంపిణీ చేయాలి

**-అన్నదాత పోరుకు బాసటగా**

**వైసీపీ గోడ పత్రిక ఆవిష్కరణ**



**పలాస, సెప్టెంబరు 6(వార్త):** రాష్ట్రంలో అధికారంలోనున్న కూటమి ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బంది పెడుతూ రైతులు పట్ల అవలంబిస్తున్న తీరును నిరసిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఈ నెల 9న పోరాటం చేయాలని వైసిపి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. శనివారం మాజీ మంత్రి తన కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత (రైతన్నకు బాసటగా నిలవాలని వైఎస్ఆర్సిపి శ్రేణులు కోరారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలని, ఎరువులు పక్కదో పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించి, ఉచిత పంటలు బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలని కోరారు. వర్షాలు కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇంపుట్ సబ్సిడీ ఇవ్వాలని, అనే డిమాండ్లపై సెప్టెంబర్ 9వ తేదీన ఉదయం 10 గంటలకు కాశిబుగ్గలోని స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం పలాస ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. రైతు సమస్యలపై పోరాటానికి రైతుల పక్షాన నిలవడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని, కావున ఈ కార్యక్రమంలో రైతులు, పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల సభ్యులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పరిశ్రమల అభ్యున్నతికే 'లఘు ఉద్యోగ్ భారత్




**పలాస, సెప్టెంబరు 6(వార్త):** చిన్న తరహా పరిశ్రమల వృద్ధికి 'లఘు ఉద్యోగ్ భారత్' అందిస్తున్న తోడ్పాటు ఎనలేనిదని ఆ సంఘ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా, పలాసలోని పీసీఎంఏలో శనివారం రైస్ మిల్లర్లు, పారిశ్రామిక వేత్తలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు.లఘు ఉద్యోగ్ భారత్' ఆశయాలు, సభ్యులకు కలిగే లాభాలను వివరించారు. ఈ నేపథ్యంలో కొన్ని స్థానిక సమస్యలను పలువురు పారిశ్రామికవేత్తలు వారి దృష్టికి తీసుకువచ్చారు. దేశ వ్యాప్తంగా ఉన్న చిన్న తరహా పరిశ్రమల అభ్యున్నతి కోసం పనిచేసే ఏకైక సంస్థ 'లఘు ఉద్యోగ్ భారత్' అని కొనియాడారు. మైక్రో అండ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కోసం లఘు ఉద్యోగ్ భారత్' పనిచేస్తున్నట్లు వెల్లడించారు. మ్యానుఫ్యాక్చరర్స్ కి అధిక ప్రాధాన్యత ఇస్తుంటామని, వారి సమస్యలను పరిష్కరించేందుకు రెండించల విధానాన్ని అవలంబిస్తూ ఉంటామని వివరించారు. ఇప్పటికే 17 రాష్ట్రాల్లో లఘు ఉద్యోగ్ భారత్' క్రియాశీలకంగా పనిచేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం, గుంటూరు, విజయవాడ, తదితర ప్రాంతాల్లో సేవలందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లఘు ఉద్యోగ్ భారత్' రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మార్పు వెంకటేష్, జాతీయ కార్యవర్గ సభ్యుడు కృష్ణ బాలాజీ, రాష్ట్ర సెక్రెటరీ రాజశేఖర్, విశాఖ జిల్లా సెక్రెటరీ రాజేంద్ర, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి, పిసిఎంఏ అధ్యక్షు కార్యదర్శిలు మల్లా శ్రీను, టంకాల రవి శంకర్ గుప్తా, మల్లా సంతోష్, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# పలువురు గురువులకు సత్కారం



**పలాస, సెప్టెంబరు 6(వార్త):** సెప్టెంబర్ 5 తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంతి ఉపాధ్యాయలను సన్మానం చేయుటకు నిర్ణయించి పలాస నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ కార్య వర్గముచే సన్మాన గ్రహీతలయన ప్రముఖ రంగస్థలం నటుడు, జూనియర్ ఆర్టిస్ట్ కుమార్ నాయక్ ని, జూనియర్ లెక్చరర్ పేరాడ మన్మధ రావు, హనుమంతు మురళి దొర ( ప్రముఖ సంగసేవకులు)ను పలాస నియోజక వర్గ బిజెపి నాయకులు లక్కోజు ధర్మారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ నాయక్ మాట్లాడుతూ సమాజానికి ఉపాధ్యాయుల కృషి అమోఘమైనదనీ కొని యాడారు. మన్మథ రావు మాస్టారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశానికి దిక్సూచి లాంటి వారని ప్రశంసించారు. మురళీ మోహన్ మాట్లాడుతూ శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొని యాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు దేశ ప్రగతి లో భాగమవ్వాలని అభిలేసించారు. ఈ కార్య క్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జోనల్ ఇచార్జ్ రౌతు చిరంజీవి, పలాస టౌన్ ఉపాధ్యక్షులు బోండా శ్రీనువాస రావు, పలాస మండల ఉపాధ్యక్షులు రమేష్ బెహరా, ప్రధాన కార్యదర్శి పెడాడ యోగి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు డొక్కరి పున్నయ్య, వజ్రపుకొత్తూరు మండల పూర్వ ఆద్యక్షులు మారడ మనోజ్, పూర్వ ఉపాధ్యక్షులు వాసుపల్లి భాస్కరావు, పూర్వ జిల్లా కార్యదర్శ ఇప్పిలి వెంకటరావు, బూర్జిపేట హరికృష్ణ, బిజెపి కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో సంకల్పంపై అవగాహన



**నరసన్నపేట, సెప్టెంబరు 6(వార్త):** అంగన్వాడి కేంద్రాలలో వారం రోజుల పాటు నిర్వహిస్తున్న సంకల్ప అనే అంశం పై అవగాహన సదస్సు లు నిర్వహిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మతెలిపారు. శనివారం పెద్ద పేట, బండి వీధి, ముద్దాడ వీధి సంబంధించిన అంగన్వాడి కేంద్రాలలో పది అంశాలు పై అవగాహన కల్పించారు. ముందుగా మరొక జట్లు పరిశుభ్రత పైన పిల్లల భద్రత, ఆకారం తయారు చేసే ముందు తర్వాత వంటగది ప్రాంతం పరిశుభ్రత పైన, అంగన్వాడి కేంద్రాలకు వచ్చున్న పిల్లలకు చేతులు శుభ్రత, వెంటిలేషన్, లైటింగ్ , ప్రాథమిక భద్రత ప్రోటోకాలలో అనుసరించిన అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రతమైన ఆహారాన్ని తయారు చేసే పౌష్టిక ఆహారంపై పిల్లలు తల్లిదండ్రులకు అవగాహన సూపర్వైజర్ రమణమ్మ కల్పించారు. అంగన్వాడి కేంద్రాల వద్దా వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వెయ్యకుండా నీరు నిలబడకుండా వెలుపల గాని లోపల గాని ఉండకుండా చూడవలసిన బాధ్యత అంగన్వాడి కార్యకర్తపై ఉందని ఆమె తెలిపారు. అలాగే సమాజానికి ఉపయోగపడే అంగన్వాడీ కార్యకర్తలు కల్లులకు తండ్రులకు పౌష్టికాహారం పారిశుధ్యంపై పరిశుభ్రత పైన అవగాహన ఉండాలని, అంగన్వాడి కేంద్రాల వద్ద ఉత్పన్నమయ్యే వ్యర్థాలను వేరు చేసి తడి, పొడి డబ్బాలను ఉపయోగించాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యర్థాలకు సంబంధించినటువంటి డబ్బాలు అందుబాటులో ఉంచాలని, అంగన్వాడి కేంద్రాలకు సంబంధించిన స్పాట్ ఆడిట్ ఫీడ్ బ్యాక్ దిద్దుబాటులో సరిచేసి డాక్య మెంటల్ సంబంధించి వివరాలు చర్య చేసి ఉంచాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూపర్వైజర్ రమణమ్మ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బండివీధి అంగన్వాడి కార్యకర్త త్రిపుర సుందరి బాలమణి, పెద్ద పేట అంగనవాడి కార్యకర్త గొల్లంగి పుణ్యావతి, ముద్దాడ వీధి అంగన్వాడి కార్యకర్త సతివాడ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## మండల సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు

**జలుమూరు, సెప్టెంబరు 6(వార్త):** జలుమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో మండలంలోని సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.ఈ కార్యక్రమంలో ఎంపిపి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పిఏసిఎస్ చైర్మన్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్, ఎంపీడీవో, సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల కొరతపై భగ్గుమన్న సభ్యులు

**-కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణంపై నిరసన**

**-మందస మండల**

**సర్వసభ్య సమావేశంలో గందరగోళం**



**మందస, సెప్టెంబరు 6(వార్త):** మందస మండల సర్వ సభ్య సమావేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు ఎరువులు దొరకక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సభ్యులు ధ్వజమెత్తారు. ఎంపీపీ డొక్క రి దానయ్య అధ్యక్షతన శనివారం మండల సమావేశం మందసలో జరిగింది. రైతాంగానికి సక్రమంగా ఎరువులందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఉద్దానం ప్రాంతంలో రైతుల జిరాయితీ భూముల్లో ప్రభుత్వం కార్గో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయడం పట్ల సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఉద్దానం రైతాంగం కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం పోర్టు నిర్మాణానికి సన్నద్ధం కావడం పట్ల ఎంపీపీ దానయ్య, జడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, రాంపురం సర్పంచ్ పొట్టి ధర్మారావు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు నిరసన వ్యక్తం చేశారు. కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం ఉద్దానం ప్రాంతంలో చేయవద్దని, రైతులందరికీ ఎరువులు, క్రిమిసంహారక మందులు అందే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. సభ ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరారు. యూరియా, డీఏపీ ప్రభుత్వపరంగా రైతాంగానికి అందడం లేదని వ్యవసాయ శాఖ చెబుతున్న లెక్కలు ప్రకారం యూరియా బ్లాక్ మార్కెట్కు తరలిపోతున్నాయని సభ్యులు ఆరోపించారు. సమావేశంలో వ్యవసాయ శాఖాధికారి జి.నాగరాజు ఇచ్చిన వివరణపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల సర్వసభ్య సమావేశాలకు, ప్రభుత్వపరంగా జరుగుతున్న కార్యక్రమాలకు మునుపెన్నడు హాజరుకాని వ్యవసాయ అధికారిని సభ్యులు నిలదీశారు మండల సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని వ్యవసాయ అధికారిపై తీర్మానం చేసి ఉన్నతాధికారులకు సమాచారం అందివ్వాలని ఎంపీడీవో వై.వెంకటరమణను ఎంపీపీ డొక్కరి దానయ్య సూచించారు. హరిపురం, బాలిగాం పాత జాతీయ రహదారితో పాటు హరిపురం బాలిగాం జంక్షన్ వద్ద రోడ్లు, భవనాల శాఖ కు చెందిన స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని, రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణ గురైందని వాహనాలు రాకపోకలకు బస్సులు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని బాలిగాం సర్పంచ్ తలగాన చంద్రశేఖర్ సంబంధిత శాఖ ఉద్యోగుల దృష్టికి తీసుకువచ్చారు. కొండలోగాం ప్రాదేశికంలో పరిధిలో శుద్ధ జలం నీటి పథకం పనులు పూర్తిగా జరగడంలేదని ఎంపీటీసీ సవర డిల్లేశ్వరి ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ వై.వెంకటరమణ, ఉపాధి పథకం ఏపీఓ బి.వి. హరికృష్ణ హాజరు కాగా, వివిధ శాఖల నుంచి అధికారులు హాజరు కాకపోవడంతో సభ్యులు అగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శాఖల నుంచి కేవలం కిందిస్థాయి ఉద్యోగులు, అటెండర్లు హాజరు కావడం పట్ల సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై సమాధానాలు చెప్పాల్సిన అధికారులు హాజరు కాకపోవడం విచారకరమని, హాజరుకాని అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యలపై జరిగే చర్చకు ఇది మంచి వేదికని, అధికారులు తప్పక హాజరు కావాలని సభ్యులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.

# సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులే శ్రామికులు



**హిరమండలం, సెప్టెంబరు 6(వార్త):** ప్రజా వ్యవస్థలో విజ్ఞానవంతమైన, సమ సమాజం నిర్మాణా నికి, ఉపాధ్యాయులే శ్రామికులుగా పనిచేస్తున్నారని, హిరమండలం ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతి రావు అన్నారు. శనివారం , స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో, మండల విద్యాశాఖ అధికారి కె .రాంబాబు అధ్యక్షతన ,నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా విచ్చేసి, అయినా మాట్లాడుతూ, సమాజంలో బాలబాలికలను భావితరానికి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ,ఉపాధ్యాయుల పైనే ఉందని, ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆయన కోరారు. విద్యార్థులకు చదువుతోపాటు, సంస్కారం, నైతిక విలువలు, సాంప్రదాయ విలువలు , ఒక్క ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మాత్రమే, సాధ్యమవుతుందని, ఆయన కొనియాడారు. ఉపాధ్యాయ ఉద్యోగం, ఎంతో విలువలతో కూడి, ఉంటుందని, ఎంపీపీ ప్రతినిధి. తిరుపతి అన్నారు. ఏ ఉద్యోగంలోనూ, వ్యాపారంలోనూ, లేని, సంతృప్తి, ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగం లోనే ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడికి, తన వృత్తిపై అంకితభావం ఎంతో అవసరమని ఆయన సూచించారు. విద్యార్థికి అక్షభ్యాసంలో, అ .ఆ, లు, దిద్దించిన, ఉపాధ్యాయుడు, ఆ విద్యార్థి పెరిగి, పెద్ద అయిన తర్వాత ,అతనికి, ఈ అక్షరాభ్యాసం, తుది శ్వాస ఉన్నంతవరకు, ఒక తీపి గుర్తుగా ఉంటుందని ఆయన వివరించారు. అనంతరం మండలంలో పలువురు ఉపాధ్యాయులకు దుశ్యాలువలతో సన్మానం చేసి, సత్కరించి, ప్రశంస పత్రాలను ఆయన అందించారు.

కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళీ ప్రసాద్, ఎంఈఓ 2 దాలయ్య, ఈవో పి ఆర్ డి గోవిందరావు, జడ్పిటిసి పొగిరి బుచ్చిబాబు, యాళ్ల నాగేశ్వరరావు, డిల్లీశ్వరరావు, లంక రోజా రాణి, బాలరాజు , బి. సింహాచలం, అధికారులు, పలువురు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్యదర్శులు 6 గంటలకే వార్డుల్లో ఉండాలి

**పలాస, సెప్టెంబరు 6(వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో ఎమినిటి కార్యదర్శులు, ప్లానింగ్ కార్యదర్శులు, శానిటేషన్ అండ్ ఎన్విరా న్మెంటల్ కార్యదర్శులు, శానిటేషన్ సూపర్వైజర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కమిషనర్ నడ పేన రామారావు శనివారం సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ప్రతి సచివాలయం పరిధిలో ముగ్గురు కార్యదర్శులతో కూడిన టీములు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రతి వార్డు, వీధులలో కలియ తిరిగి ప్రజా సంబంధ విషయాలను తెలుసుకొని, సమస్యలను వీలైనంతగా అక్కడికక్కడే పరిష్కరించుకునే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. పలాస నియోజకవర్గం శాసనసభ్యుల వారి కార్యాలయంలో కమిషనర్ వారితో జరిపిన సమావేశంలో ఇచ్చిన ఆదేశాలను అనుసరించి శాని టేషన్, వాటర్ సప్లై మొదలగు విషయములపై ప్రత్యేక దృష్టి సారించమని శాసనసభ్యులు ఆదేశించి ఉన్నం




దున, ఈ విషయంపై కార్యదర్శు లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆదేశాలను ఇచ్చారు. శాసన సభ్యుల వారి ఆదేశాలను తప్పక పాటించి పురపాలక సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్ తెలిపారు.



## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 6(వార్త):** జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు అందుకున్న బి.తోటవూరు మండల ప్రాథమికొన్నత స్కూల్ లో గణిత ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న కాగాపు తేజేశ్వర కుమార్ ను, సయిదాలపుట్టుగా గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు.. ఈ కార్యక్రమం కి స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి సరోజినీ అధ్యక్షులు గా వ్యవహారించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి మండలం మండల విద్యాధికారి కె అప్పారావు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ కొలిగాం ప్రధానోపాధ్యాయులు రాజ ప్రమీల , స్టాఫ్ నరేంద్రపట్నాయక్ , చెల్లపిల్ల జ్యోతి , తేజా మాస్టర్ .బిర్లాంగి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి డి సూర్యనారాయణ , విద్యాకమిటి చైర్మన్ పి. ప్రకాష్ గ్రామస్తులు పేరెంట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై డ్రోన్ యంత్రాల పంపిణీ



**జలుమూరు, సెప్టెంబరు 6(వార్త):** రైతులను అన్ని విధాల ఆదుకునే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. జలుమూరు మండలం గొటివాడ గ్రామం శ్రీ వెంకటేశ్వర కిసాన్ డ్రోన్ %జనజ% గ్రూప్ సభ్యులకు సబ్సిడీపై రైతులకు అందిస్తున్న డ్రోన్ యంత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 లక్షల 80 వేల రూపాయల విలువైన డ్రోన్ యంత్రం కేవలం అతి తక్కువ ధరకే రైతులకు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. 7 లక్షల 84 వేల రూపాయలు రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడి సంఘాన్ని ఏర్పాటు చేసుకోగలిగితే ఈ అవకాశం వారికి లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, పిఏసిఎస్ చైర్మన్లు దుంగ స్వామిబాబబు, వెలమల చంద్రభూషణ్, కింజరాపు సత్యనారాయణ, సర్పంచ్లు బగ్గు గోవిందరావు, పంచిరెడ్డి రామచంద్రరావు, మొయ్యి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ %ూణ,ూూ%, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలాకి ఎంఈఓ-2 బాధ్యతల స్వీకరణ



**పోలాకి, సెప్టెంబరు 6(వార్త):** పోలాకి ఎంఈఓ-2గా ఎస్ శ్రీనివాస్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ఇక్కడ ఎంఈఓ-2గా పనిచేసిన తలగాని లింగరాజు గత నెల 30న పదవీ విరమణ చేశారు. ఈ క్రమంలో స్థానిక మండలంలోని దీర్ఘాసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని ఎంఈఓ-2గా నియమించారు.

## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**నరసన్నపేట, సెప్టెంబరు 6(వార్త):** సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని నరసన్నపేట సివిల్ జడ్జి యస్ వాణి ఆదేశించారు. శనివారం నరసన్నపేట న్యాయస్థానంలో పోలాకి, నరసన్నపేట, కోటబొమ్మాళి, జలుమూరు, నౌపాడ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 13న శనివారం జరిగే అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546